www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 10 డిసెంబర్ 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



ఆటో కార్మికుల ఐక్యతకు కృషి

ప్రజాశక్తి-నెల్లూరు : స్థానిక 30వ డివిజన్, శ్రామికనగర్ ప్రాంతంలోని వెంకన్న కార్యాలయంలో ఆ ప్రాంత ఆటో స్టాండ్ జనరల్ బాడీ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ ఆటో కార్మిక సంఘం కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ ఆటో కార్మికులు డిసెంబరు మాసం చివరి నాటికి సభ్యత్వ నమోదు పూర్తి చేసుకోవాలన్నారు. కార్మికులందరూ ఐకమత్యంతో ఉంటూ సిఐటియు పిలుపు మేరకు నగరంలో జరిగే ప్రతి కార్యక్రమానికి హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రూరల్ కమిటీ సభ్యులు కండె కోటేశ్వరరావు, స్టాండ్ కార్యదర్శులు ఎస్‌డి హమీద్, అధ్యక్షులు అంకయ్య, సభ్యులు ప్రవీణు, కృష్ణ, నౌషాద్, నాగరాజు, శీనయ్య, కరిముల్లా, మున్నా, ఆటో స్టాండ్ కార్మికులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 159 కేసులు పరిష్కారం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు కోర్టు ఆవరణంలో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో 159 కేసులు పరిష్కారమయ్యాయి. 29 సివిల్ కేసులతోపాటు నాలుగు వివాహ సంబంధ కేసులు, 53 క్రిమినల్ కేసులు, 60 ఎక్సైజ్ కేసులు, 13 ప్రీ లిటిగేషన్ కేసులను రాజీమార్గంలో పరిష్కరించారు. ఈ లోక్‌అదాలత్‌లో ప్రెసిడెంట్ ఆఫీసర్లుగా కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి ఎస్ విజయ బాబు, కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి పూర్ణమాదేవి, కందుకూరు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి నిఖిల్ రెడ్డి లు వ్యవహరించారు. లోక్‌అదాలత్ సభ్యులుగా బీవీ శేషయ్య, బి వెంకటేశ్వర్లు, ఎస్.కె షంషుద్దీన్, ఎస్ పవన్ కుమార్ ,చెన్నికల రమేష్ వ్యవహరించారు. న్యాయవాదులు సిహెచ్ హరికష్ణ, బివి మురళీకష్ణ ,వై సాంబశివరావు, పెట్లూరి రామకష్ణమురళి, కె హరికోటేశ్వరరావు, వలేటి శ్రీధరనాయుడు, జె రాజేంద్ర బాబు పాల్గొన్నారు.

కందుకూరులో లోక్‌అదాలత్ నిర్వహిస్తున్న జడ్జి, న్యావాదులు

నెల్లూరు : విద్యుత్ విజిలెన్స్, యాంటీ పవర్ తెఫ్ట్ స్క్వాడ్ పోలీసు స్టేషన్ పరిధిలో నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో విద్యుత్ చౌర్యం అవుతున్నట్లు గుర్తించి నమోదు చేసిన 725 కేసులను జిల్లా కోర్టులో నిర్వహించిన నేషనల్ లోక్ అధాలత్ కార్యక్రమంలో రాజీ చేశారు. గత ఏడు రోజుల నుంచి జిల్లా కోర్టులో నేషనల్ లోక్ అధాలత్‌లో ఈ కేసులకు సంబంధించి రూ.13,02,500లు జరిమానా విధించి వసూలు చేసినట్లు పోలీసు స్టేషన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ బి.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ , సెషన్స్ జడ్జి కుమారి సి. యామిని మాట్లాడుతూ అత్యధికంగా విద్యుత్తు చౌర్యానికి సంబంధించిన కేసులు రాజీ అయ్యాయన్నారు. విద్యుత్ చౌర్యం కేసులు రాజీ అయ్యేందుకు కృషి చేసిన మొదటి అదనపు జిల్లా డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి జి.కబర్ధి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ కె.వాణి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.వి.విజయకుమారి, విద్యుత్ విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు.

జనసేన జెండా ఆవిష్కరణ

నెల్లూరు అర్బన్ :ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వరద బాధితులకు కనీసం రూ. 5000 ఇవ్వాలని సూచించిన ఇప్పుడు కేవలం 1000 రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకోవడం చూస్తుంటే ప్రతిపక్ష నాయ కుడిగా ఒకలా అధికార పార్టీ నాయకులు ఒకలా ఉన్నాడు జగన్ అనిపిస్తుందని వేములపాటి అజయ్ పేర్కొన్నారు. ఆ పార్టీ నాయకులు వెంకటేశ్వర్లు 53 54 డివిజన్ల మధ్య సెంటర్ లో ప్రభాకర్ ద్వారా పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, జనసేన సీనియర్ నాయకులు,చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏటూరి రవికుమార్, జనసేన జిల్లా అధికార ప్రతినిధి కష్ణారెడ్డి, వెంకటేశ్వరపురం నాయకులు కుక్క ప్రభాకర్,జనసేన సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి,కాకు మురళీ రెడ్డి,జిల్లా కార్యదర్శి కోవూర్ కేర్ టేకర్ గుడి హరి రెడ్డి,వీర మహిళలు నాగరత్నం,రేణుక, నగర కార్యదర్శి హైమావతి, కృష్ణవేణి ఉన్నారు.

మాలకొండలో 'దామచర్ల' ప్రత్యేక పూజలు

వలేటివారిపాలెం :మండలంలోని మాలకొండలో ఉన్న మాల్యాద్రి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో నరసింహ సుదర్శన హోమం జరిగింది. ఆలయ ప్రథమ అర్చకులు విక్కిరాల నరసింహాచార్యులు, గౌరీ శంకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు , నాగ సత్యలత, కుమార్తెలు అనీషా లక్ష్మి, తనూ జ లక్ష్మి సుదర్శన హోమంలో పాల్గొన్నారు. జనార్ధన రావు కుటుంబ సభ్యులు శనివారం జరిగిన అన్న ప్రసాద కార్యక్రమాని కి విరాళమును గతంలోనే అందజేశారు. ఆయన మాట్లాడుతూ శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి గొప్ప మహిమలను కలిగి న స్వామి అని ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు అన్నారు ఈ కార్యక్రమానికి ఆయన వెంట టిడిపి నాయకుల సోమినేని రవీంద్ర ఉన్నారు.

ఉచితంగా దాణా పంపిణీ

ప్రజాశక్తి -పొదలకూరు : జిల్లాలోని పాడి రైతులకు పశుసంవర్ధక శాఖ ద్వారా రూ. 50 లక్షల ఖర్చుతో 500 మెట్రిక్ టన్నుల పశు దాణా ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోపి కొత్త కంబాల పల్లి గ్రామంలో శనివారం ఆయన పాడి రైతులకు పశుదాణా పంపిణీని లాం ఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుపాన్ సందర్భంగా పశువులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ముందస్తుగా తగు చర్యలు తీసుకున్నామన్నారు. తుపాన్‌కు ముందు కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో అత్యవసర సమయాల్లో మనుషులను ఏ విధంగా సురక్షిత ప్రాంతాలకు తరలిస్తారో.. అలాగే పశువులను కూడా అవసరమైతే సురక్షిత క్యాంపులకు తరలించాలని పశుసంవర్ధక జెడి కి సూచించామని తెలిపారు. పశుసంవర్ధక శాఖ జెడి, పొదలకూరు జడ్పిటిసి తెనాలి నిర్మలమ్మ స్థానిక తాసిల్దార్ వీర వసంతరావు, ఎంపీడీవో నగేష్ కుమారి, వివిధ శాఖల అధికారులు,వైకాపా నాయకులు పెద్దమల్లు రమణారెడ్డి, వాకాటి శ్రీనివాసులు రెడ్డి, ఎం. శేఖర్, వేణుగోపాల్ రెడ్డి, రామిరెడ్డి, ఎస్కే అంజాద్, భాస్కర్ రెడ్డి, భారతమ్మ ఉన్నారు.

మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ఓటరు జాబితాపై చర్చ

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ : రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు రావాల్సిందేనని మాజీ మంత్రి నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు నగరం 47,48,49.50 డివిజన్ల పరిధి టిడిపి కార్యాలయంలో నారాయణ బిఎల్ఎలు, బూత్ కన్వీనర్లు, టిడిపి శ్రేణులతో ఓటర్ల జాబితాపై శనివారం రివ్యూ సమావేశం నిర్వహించారు. ఓటరు నమోదుకు చివరి రోజు కావడంతో వారికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. జాబితాలో నూతన ఓటర్లను చేర్పించడం, సవరణలు, మార్పులపై టిడిపి నాయకులకు ఆయన దిశానిర్ధేశం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు షేక్ కరిముల్లా, రాష్ట్ర బిసి సెల్ అధ్యక్షుడు ధర్మారపు సుబ్బారావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనూరాధ, మహిళ నగర అధ్యక్షురాలు కపిరా రేవతి పాల్గొన్నారు.

సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు : ఎఐసిసి నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నగరంలోని ఇందిరాభవన్‌లో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆస్తుల పరిరక్షణ కమిటీ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి హాజరైయ్యారు. సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపబడిన కేకును కట్ చేసి కార్యకర్తలకు, నాయకులకు తినిపించి సందడి చేశారు. అనంతరం నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ కేంద్రం కార్యాలయమైన ఇందిరాభవన్లో ఏర్పాటు చేయబడిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశ,రాష్ట్ర రాజకీయ స్థితిగతులపై ప్రసంగించారు. పిసిసి ఉపాధ్యక్షులు సీ.వీ.శేషారెడ్డి,ఉడతా వెంకట్రావు, డిసిసి ఉపాధ్యక్షుడు తలారి బాల సుధాకర్,నగర అధ్యక్షులు షేక్.ఫయాజ్, కిసాన్ సెల్ అధ్యక్షుడు ఏటూరి శ్రీనివాసులు రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కొండా.అనిల్ కుమార్, యూత్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పప్పర్తి.గణేష్ బాబు,మహిళా అధ్యక్షురాలు అన్నం లత, మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్.రెహమాన్, షేక్.ఫజులుద్దీన్,నగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగిరెడ్డి.రాజేష్ రెడ్డి, పఠాన్.మస్తాన్ బాషా,షేక్. మున్నా,షేక్.రిజ్వానా, ఎదాసు ఉన్నారు.

స్వీట్లు తినిపించుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

తుపాన్ బాధితులకు భరోసా

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మిచాంగ్ తుఫాన్ బాధితులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని వ్యవసాయశాఖ మం త్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి భరోసా ఇచ్చారు. శనివా రం ఆయన మండలంలోని అనంతపురంలో తుపానుకు దెబ్బతిన్న రొయ్యల కుంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి మాట్లాడుతూ ఇది ప్రజల ప్రభుత్వం, మరి ముఖ్యంగా రైతు పక్షపాతి ప్రభుత్వం అని తె లిపారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మంచే జరుగు తుందన్నారు. తుపాన్ నష్టంపై ప్రభుత్వం వద్ద ప్రాథమిక అంచనాలు ఉన్నా యన్నారు. అయినా క్షేత్రస్థాయిలోకి వెళ్లి అధికారులు నష్టాలపై అంచనాలు సిద్ధం చేస్తారన్నారు. తుపాన్ బాధిత రైతులతో మంత్రి స్వ యంగా మాట్లాడి ధైర్యం చెప్పారు. మంత్రి వెంట సర్పంచ్ ఇసనాక రమేష్ రెడ్డి, వైసీపీ కన్వీనర్ ఉప్పల శం కర య్య గౌడ్, రాష్ట్ర కార్యదర్శి చి ల్లకూరు సుధీ ర్ రెడ్డి, జిల్లా అ ధికార ప్రతినిధి తలమంచి సు రేంద్ర బాబు, ఎంపీపీ స్వర్ణల త, ఏఎంసి డైరెక్టర్ ఎం సు బ్రహ్మణ్యం గౌడ్, మాజీ జెడ్పిటి సి చి రంజీవి గౌడ్ ఉన్నారు.

చంద్రబాబుతో సమావేశమైన ఉమ్మడి ప్రకాశం జిల్లా టిడిపి నేతలు

టిడిపి నేతలకు చంద్రబాబు సూచనలు

ప్రజాశక్తి- కందుకూరు : టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు శనివారం ఉమ్మడి ప్రకాశం జిల్లా నేతలతో భేటీ అయ్యారు. భవిష్యత్తుకు గ్యారెంటీ, ఓటరు జాబితాల పరిశీలన, ఇతర పార్టీ కార్యక్రమాల గురించి చర్చించారు. బాపట్లలో జరిగిన ఈ సమావేశానికి కందుకూరు నియోజకవర్గ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు :అంకమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణ పనులు ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యుల నిరంతర పర్యవేక్షణలో రూ. 6 కోట్లతో అమ్మవారి ఆలయ మొదటి దశ జీర్ణోదరణ కార్యక్రమం పూర్త యింది. రెండోదశ రూ. 4 కోట్లతో నిర్మించే అనివేటి మండప నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. భక్తులు తమ వంతు విరాళాలు అందజేస్తున్నారు. శనివారం పెదపవనికి చెందినకి చెందిన గుండం శెట్టి హను మంతరావు రూ 5,200లు అనివేటి మండపం నిర్మాణానికి ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి సమక్షంలో అందజేశారు. కొడాలి కోటేశ్వరరావు అనివేటి మండపం నిర్మాణానికి సహాయం సహకారం అందిస్తున్న భక్తులు, దాతలకు అభినందనలు తెలిపారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి -కందుకూరు : నూతన పిఆర్‌సిని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు వెంటనే ఇవ్వాలని ఎపిటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ చేసిన వారికి రావాల్సిన బెన్ఫిట్స్ ఆలస్యం కాకుండా చెల్లించాలన్నారు. ప్రతినెలా ఒకటో తేదీనే జీతాలు, పెన్షన్లు చెల్లించే విధంగా ప్రభుత్వం చూడాలని కోరారు. జెడ్‌పి పిఎఫ్ లోన్లు, క్లోజరలను వెంటనే చెల్లించాలన్నారు. డిఎ బకాయిలను వాయిదా లేకుండా చెల్లించాలని ఎపిటిఎఫ్ జోనల్ కన్వీనర్ ఎస్ డి మునీర్ భాష, కన్వీనర్‌ఖాధర్ భాష, జె శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, టి సుబ్బారావు కోరారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-గుడ్లూరు : గుడ్లూరు ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రంలో 40 మంది గర్భిణులకు వైద్యాధికారి డాక్టర్ మారుతీ రావు ప్రత్యేక వైద్య పరీక్షలు శనివారం నిర్వహించారు. గర్భి ణులకు అవసరమైన ఐరన్ ఇం జక్షన్లు చేశారు. అంగనవాడి కేంద్రాల్లో గర్భిణులకు అందజేసే పౌష్టికాహారం తప్పనిసరిగా తీసు కోవాలన్నారు. వేరుశనగ ముద్దలు, అరటి పండ్లు ,బిస్కెట్లు ఉచితంగా అందజేశారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.తొలి, రెండో కాన్పు గర్భవ తులందరూ ప్రధానమంత్రి మాతృత్వ యోజన పథకం కింద లభించే రూ. 6000 నగదు పొందేందుకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

మిరప నారుకు డిమాండ్

ప్రజాశక్తి-గుడ్లూరు : మిరప నారు ధరలు ఉన్నపలంగా పెరిగిపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు కురవకముందు ఒక మొక్క రూపాయ లెక్కన ఉన్న ధర వర్షాలు దాటికి పొలాల్లో నాటిన మిరప మొక్కలు ధ్వంసం కావడంతో మళ్లీ మిరప మొక్కలు వేయడానికి సిద్ధమైన రైతులకి ధరలు శరాఘాతంగా మారాయి. ఒక ఎకరానికి 7,200 మొక్కలు వేయాల్సి ఉండగా, 7200 మొక్కలు రూ. 14,400 ధర పలుకుతోంది. మిరప నారు కొనుగోలు చేసేందుకు రైతులు ఎగబడటంతో ధరలు అమాంతంగా పెంచినట్లు స్థానిక మిరప సాగు రైతులు తెలిపారు. మిరప నారుమళ్లు సబ్సిడీ పై ప్రభుత్వం అందజేయాలని రైతుల కోరుతున్నారు. గుడ్లూరు మండలంలో సుమారు 4 వేల ఎకరాల్లో మిరప సాగు చేయడానికి రైతులు సిద్ధమయ్యారు.

'భూ హక్కుల యాజమాన్య చట్టాన్ని రద్దు చేయాలి'

ప్రజాశక్తి-కందుకూరు : రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన ఆంధ్రప్రదేశ్ భూహక్కుల యాజమాన్య చట్టం ప్రజలకు మేలు చేయకపోగా నష్టం చేస్తుందని కందుకూరు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు ఎం మల్లికార్జున రావు చెప్పారు. శనివారం కందుకూరు బార్ అసోసి యేషన్ హాలులో జరిగిన విలేకర్ల సమావేశంలో మల్లికార్జున రావు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన భూ హక్కుల చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని కోరారు. ఆస్తులకు సంబంధించి వివాదాలు ఏర్పడితే న్యాయ స్థానాలలో కేసులు దాఖలు చేసుకునే అవకాశం లేని విధంగా చట్టం చేయడం సరికాదన్నారు. భూ సమస్యలు ఏర్పడితే పరిష్కారం చేసే అధికారాలను రెవెన్యూ అధికారులకు మాత్రమే ఈ చట్టం కల్పించిందని, కోర్టుకు వెళ్లే అవకాశం లేకుండా చేశారన్నారు. దీనివల్ల ఆస్తులకు రక్షణ లేకుండా పోతుందన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన సివిల్ కోర్టుకు వెళ్లే అవకాశాన్ని ఈ చట్టం తొలగించిందన్నారు. రిజిస్టర్ ఆఫీస్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న ఆస్తులను అధికారుల వద్ద ఎంట్రీ చేయించుకోవాలనే నిబంధన దీనిలో ఉందన్నారు. భూవివాదాలపై రాష్ట్రవ్యాప్తంగా ఒకచోట ట్రిబ్యునల్ ఉంటుందని, అక్కడికి వెళ్లి వివాదాల పరిష్కారం చేసుకోవటం ప్రజలకు కష్టతరమవుతుందన్నారు. ఈ భూ చట్టం పై వారం రోజులుగా కందుకూరులో కోర్టులు బహిష్కరించి నిరసన తెలియజేస్తున్నామన్నారు. ఈ ఉద్యమాన్ని నిర్వహించేందుకు జిల్లాలోని అన్ని కోర్టుల్లో బార్ అసోసియేషన్లను కందుకూరు న్యాయవాదులు రెండు బృందాలుగా ఏర్పడి చేయనున్నట్లు ఆయన చెప్పారు. జాయింట్ ఆక్షన్ కమిటీగా ఏర్పడి చట్టం రద్దు అయ్యే వరకు పోరాటం చేయాలని ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు. మండల స్థాయిలో కూడా అవగాహన కల్పిస్తామన్నారు చట్టం రద్దు చేసే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో న్యాయవాదులు బెజవాడ కష్ణయ్య చౌదరి, కేవీ లక్ష్మీ నారాయణ, ఎస్ పవన్ కుమార్ ,బివి మురళికృష్ణ, బివి శేషయ్య, సిహెచ్ హరికష్ణ, పిఆర్‌కె మురళి, ఉన్నారు.



మాట్లాడుతున్న న్యాయవాదుల సంఘం అధ్యక్షులు ఎం మల్లికార్జునరావు

'సోమిరెడ్డి' వ్యాఖ్యలు సరికాదు

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్:ఐటీడీఎ ప్రాజెక్ట్ ఆఫీసర్ మందారానిపై అనుచిత వ్యాఖ్యలు చేసి బెదిరించిన టిడిపి నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు పాలకీర్తి రవి డిమాండ్ చేశారు. నెల్లూరు నగరంలోని ఐటీడీఏ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజన మహిళా ఉద్యోగి పై సోమిరెడ్డి బెదిరింపులకు పాల్పడటం సరికాదన్నారు. యానాదుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పెంచలయ్య రుణం పొంది కారు కొనుగోలు చేశారన్నారు. ఏడేళ్లవుతున్నా ఇప్పటివరకు దానికి సంబంధించిన నెలవారీ వాయిదాలు చెల్లించడం లేదన్నారు. రుణం గురించి అడగిన అధికారులపై బెదిరింపు దిగుతారన్నారు. ఈ నేపథ్యంలో కారును తీసుకువెళ్లారన్నారు. ఐటీడీఏ ద్వారా పెంచలయ్య కాంట్రాక్టర్లు పొంది వాటిని పూర్తి చేయలేదన్నారు. వాటిలో కూడా బిల్లులు పొందాడని ఆరోపించారు. పెంచలయ్య గిరిజనులను అడ్డం పెట్టుకొని చేస్తున్న దందాలు చేస్తున్నారన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా సోమిరెడ్డి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.

మంత్రి సమక్షంలో పార్టీలో చేరిన నాయకులు

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి -పొదలకూరు : ప్రకృతి వైపరీత్యాల సమయాల్లో ప్రజల్లో చెరగని చిరునవ్వును కొనసాగించడానికి తగు చర్యలు తీసుకోగలిగిన వాడే నిజమైన నాయకుడు అనిపించుకుంటాడని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కొత్త కంబాలపల్లి గ్రామంలో శనివారం ఆయన పర్యటించారు.పలువురు కాకాణి సమక్షంలో టిడిపి నుంచి వైసిపిలో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అలాంటి నాయకుడే ప్రజలచేత శభాష్ అనిపించు కుంటాడన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పుడూ రైతు సంక్షేమం, ప్రయోజనాల గురించి ఆలోచించలేదన్నారు. కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు రామిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్పు కోసం పోరాటం : జనసేన

ప్రజాశక్తి -నెల్లూరు అర్బన్ : నెల్లూరు నగరంలోని స్టోన్ హౌస్ పేట, తడికల బజార్ సెంటర్లో జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు తదితరులు శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా మార్పు కోసం జనసేన నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. తమ పార్టీ సిద్ధాంతాలను జనసేన నేతలు వివరించారు. కార్యక్రమంలో 6, 7, 8, 9, 10 డివిజన్లకు సంబంధించిన జనసేన ఇన్‌ఛార్జులు, జనసేన పార్టీ నగర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు..!

అలరించిన చిన్నారుల నృత్యాలు

ప్రజాశక్తి- తోటపల్లిగూడూరు : మండలంలోని ఇస్కపాలెం గ్రామంలో శనివా రం రాత్రి ప్రీ క్రిస్మస్ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. నెల్లూరు నగరం పొదలకూరు రోడ్డు, వెంగళరావు నగర్ సి-బ్లాక్ ప్రాం తంలోని బేతేలు బెతెస్థ చర్చ్ సంఘకాపరి, డాక్ట ర్ కె. ఆర్ చంద్రపాల్ ఆధ్వర్యంలో ఈ ప్రీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పాస్టర్ ప్రసంగిస్తూ యేసుక్రీస్తులో కరక్షకుడన్నారు. క్రీస్తు జన్మదినమే క్రిస్మస్ పర్వదినమన్నారు. ఏసుక్రీస్తు పుట్టిన రోజును పురస్కరించుకొని ప్రపంచ వ్యా ప్తంగా క్రిస్మస్ పండుగను అంగ రంగ వైభవంగా జరుపుకొంటారని పేర్కొన్నారు. జీసస్ జన్మించి రెండు వేల ఇ రవై ఏళ్ల క్రితం ఈ లోకానికి వచినట్లు పరిశుద్ధ గ్రంథం బైబిల్ చెబుతోందని పాస్టర్ చంద్రపాల్ ఉ ద్బోధించారు. బెత్లెహామ్‌లోని ఓ పశువుల పాక లో లోక రక్షకుడైన యేసుక్రీస్తు పుట్టాడని, ఆయ నే అందరికీ ప్రభువు అని పాస్టర్ చంద్రపాల్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగను కు ల మతాలకు అతీతంగా అందరూ సుఖసంతో షాలతో జరుపుకోవాలని పాస్టర్ ఆకాంక్షించారు. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి పాస్టర్ చంద్ర పాల్ వేడుకలను ముగించారు. ప్రసంగానికి ముందు ప్రత్యేక గాయకులు మధురమైన ఆత్మీయ గీతా లు ఆలపించి అందరి హదయాలను రంజింప చేశారు. చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు అందరిని ఎంతగానో అలరిం చాయి. అర్ధ రాత్రి వరకు ప్రీ క్రిస్మస్ వేడుకలు సాగాయి. వేడుకలకు స్థానిక ఆర్ఎంపి ఇంగిలేల శివ, అఖి ల్, తోటవల్లిగూడూరు, ముత్తుకూరు, నెల్లూరు రూరల్, అర్బన్ మండలాల నుంచి పెద్ద సంఖ్య లో ప్రజలు హాజరయ్యారు. హాజరైన వారికి విం దు భోజనాలు ఏర్పాటు చేశారు.

సందేశమిస్తున్న డాక్టర్ కెఆర్ చంద్రపాల్

అవినీతి వ్యతిరేక దినోత్సవం

ప్రజాశక్తి -నెల్లూరు అర్బన్ : అవినీతి అనేది ఒక భయంకరమైన కేన్సర్ లాంటిదని, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ చీదరాల చెన్నయ్య పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం నెల్లూరు రూరల్ శ్రామిక నగర్ లోని ఎస్.వి.ఎస్. హైస్కూల్లో అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినం సందర్భంగా విద్యార్థులకు "అవినీతి అంతం మన పంతం – అవగాహన సదస్సు" జరిగింది. ఆయన మాట్లాడుతూ అవినీతి ప్రపంచ దేశాలనన్నింటినీ ప్రభావితం చేస్తున్న ఒక సామాజిక, రాజకీయ, ఆర్థిక సమస్య ఉందన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె. మురళీమోహన్ రాజు మాట్లాడుతూ అవినీతి ప్రజాస్వామ్య వ్యవస్థల్ని బలహీనపరిచి, ఆర్థికాభివద్ధిని కుం టుపరిచి, ప్రభుత్వాల అనిశ్చితస్థితికి దారి తీస్తుందన్నారు. అనంతరం విద్యార్థులచేత అవినీతిని అంతం చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. స్కూల్ కరెస్పాండెంట్ పి.వి.రెడ్డి, అసోసియేషన్ గౌరవాధ్యక్షులు టి.వెంకటేశ్వర్లు ఉన్నారు.

సోమేశ్వరాలయ వైభవానికి కృషి

ప్రజాశక్తి-అనంతసాగరం : చారిత్రక ప్రసిద్ధిగాంచిన సోమశిలలోని సోమేశ్వరాలయానికి పూర్వ వైభవం వచ్చేలా నిర్మాణ పనులు చేపట్టాలని జిల్లా దేవాదాయశాఖ అధికారులను ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశించారు. శనివారం ఆయన నెల్లూరులోని మేకపాటి క్యాంపు కార్యాలయంలో జిల్లా దేవాదాయ శాఖ అధికారులు, మండల నాయకులతో కలసి నిర్మాణ విషయమై సమీక్ష నిర్వహించారు. డిసెంబర్ 14న ఉదయం 9 గంటలకు ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సమీక్షలో పేర్కొన్నారు.

రూ.50వేలు విరాళం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : నిత్యాన్నదాత శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్టు అధినేత కంచి పరమేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో మృతి చెందిన నలుగురు కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.10వేలు వంతున రూ.40వేలు, ఒకరికి తీవ్ర అనారోగ్య పరిస్థితి ఉండడంతో వైద్య సేవల నిమిత్తం రూ.10వేలు విరాళం చేశారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 15వ వార్డులోని ఎస్‌టి కాలనీకి చెందిన రాగి పోలయ్య అనే గిరిజనుడు ఇటీవల మృతి చెందగా ఆ కుటుంబ సభ్యులను పరామర్శించిన నిత్య అన్నదాత కంచి పరమేశ్వర రెడ్డి ఆ కుటుంబ సభ్యులకు రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. 20వ వార్డు పరిధిలోని కావాలి పాపయ్య ఇటీవల మతిచెందగా ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి 10వేలు, మూడో వార్డు పరిధిలోని తాపీ మేస్త్రి సయ్యద్ ఖాదర్ బాషా ఇటీవల మతి చెందగా ఆ కుటుంబ సభ్యులను పరామర్శించిన నిత్యాన్నదాత పరమేశ్వర రెడ్డి 10వేలు ఆర్థికసాయం అందజేశారు. 19వ వార్డు పరిధిలోని తిరుమలశెట్టి సుబ్బమ్మ ఇటీవల మృతి చెందగా ఆ కుటుంబ సభ్యులను పరామర్శించిన సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచి పరమేశ్వరరెడ్డి ఆ కుటుంబ సభ్యులకు 10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఇదే కోవలో 18వ వార్డు పరిధిలోని వంధూరు గుంటలో పేద కుటుంబానికి చెందిన తీవ్ర అనారోగ్య సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న 30 సంవత్సరాల యువతి నాగులూరు నాగమల్లేశ్వరికి మానవతా ధృక్పథంతో రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకట రమణమ్మ, కౌన్సిలర్లు గౌస్‌బాషా, గంధ్యం వేణు, సూరా భాస్కర్‌రెడ్డి, 15వ వార్డు, 19వ వార్డు ఇన్‌ఛార్జులు రఫీం, కొండా వెంకటేశ్వర్లు, నాయకులు పులిమి శైలజారెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్త రమణమ్మ, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

'అపస్మా' సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్ : పట్టణంలోని శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఆత్మకూరు అపస్మా సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఎన్.శ్రీధర్ మాట్లాడుతూ మనోహర్ రెడ్డి మెమోరియల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్‌కు సంబంధించిన విషయాలను చర్చించారు. ఈ పరీక్షను గత ఏడు సంవత్సరాల నుండి నిర్వహిస్తున్నట్లు, ఈ సంవత్సరం కూడా ఈ పరీక్షను నిర్వహించాలని నిర్ణయించామన్నారు. పాఠశాల స్థాయి పరీక్షను జనవరి 10న నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఈ సమావేశంలో జిల్లా ట్రెజరర్ పి.కృష్ణారావు, ఆత్మకూరు నియోజకవర్గ ప్రెసిడెంట్ జి.ప్రభాకర్, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ సిహెచ్. వి.రమణారెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎస్.రామ్మోహన్ రెడ్డి, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

మోటార్ సైకిల్‌ను ఢీకొన్న లారీ

ప్రజాశక్తి-కొవ్వూరు : కొవ్వూరులోని జాతీయ రహదారి రామన్నపాలెం గేట్ సమీపంలో శనివారం రాజుపాలెం నుంచి కొవ్వూరు వైపునకు మోటార్ సైకిల్లో వస్తున్న ఇరువురు యువకులను లారీ ఢీకొంది. ఈ సంఘటనలో మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తున్న చరణ్ తేజ్, సుస్వేన్ అనే ఇరువురు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రంగనాథ్‌గౌడ్ తెలిపారు.

295 కేసులు పరిష్కారం

ప్రజాశక్తి-కావలి : కావలి సబ్ కోర్టు ఆవరణలో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో 295 కేసులు పరిష్కారమయ్యాయి. ఈ లోక్ అదాలత్‌లో ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ సివిల్ జడ్జి ఎం.శోభ అధ్యక్షత వహించి మాట్లాడుతూ కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులు, ఖర్చు కాలయాపన లేని అదాలత్ తీర్పును పొందవచ్చని తెలిపారు. ఇరు పార్టీల వారు సమన్యాయం పొందవచ్చని ఆమె తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో సీనియర్ సివిల్ జడ్జి ఎం.శోభ, న్యాయవాది అభిషేక్ ఒక బెంచ్, ఆర్.వరలక్ష్మి, న్యాయవాది ఐ.సాయి ప్రకాష్ మరొక బెంచ్‌గా కలిసి సుమారు 295 కేసులు పరిష్కరించారు. అలాగే సుమారు రూ.80 లక్షల నగదును పరిష్కరించారని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఆర్.వరలక్ష్మి, కావలి న్యాయవాద సంఘ కార్యదర్శి ఎం.ఆయ ప్రకాష్, న్యాయవాదులు వేణుగోపాల్‌రెడ్డి, కలీం అహమ్మద్ రోజ్జార్, ఎస్.ఎక్స్.కెన్నెడీ, జగన్‌మోహన్ రావు, శేషిరెడ్డి, సుబ్బానాయుడు, సాయిప్రసాద్, శ్రీదేవి, లోక్ అదాలత్ మెంబర్ మాలకొండారెడ్డి, తదితరులున్నారు.

ప్రజాశక్తి-కోవూరు : పెండింగ్ కేసుల పరిష్కారానికి కోర్టు తిరుగుడు విలువైన కాలాన్ని వృథా చేసుకోకుండా రాజీకి విలువ కేసులను లోక్ అదాలత్‌లో సులువుగా పరిష్కరించుకోవచ్చని సీనియర్ సివిల్ జడ్జి పి.చైతన్య అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జె.శాత్విక, బార్ అసోసియేషన్ అధ్యక్షులు వంశీధర్ రెడ్డి, న్యాయవాదులు, తదితరులున్నారు.

సరుకులు అందజేత

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలో శ్రీ సాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రసాద ఫౌండేషన్ (యు.ఎస్.) సహకారంతో, కావలి పట్టణం, 3వ వార్డులో నివసిస్తున్న పైడా సుశీల అనే ఒంటరి అభాగ్య వృద్ధ మహిళకు శనివారం నిత్యావసర సరుకులను, సుమారు ఆరు నెలలకు సరిపడా బియ్యం, అన్ని రకాల పప్పులు, నూనె, మెడిసిన్ల రూ.10వేలు విలువ చేసే ప్రావిజన్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కాంచ్ర చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాంచ్ర సతీష్ నాయుడు, 'హెల్పింగ్ హాండ్స్' సంస్థ వ్యవస్థాపకులు వి.ఎమ్.ఎస్.ఆర్. మాలి. చేతుల మీదుగా ఈ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు పద్మ, రసూల్ ఖాన్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌కో ఎఇకి సన్మానం

ప్రజాశక్తి-కొవ్వూరు : కొవ్వూరు మండలం ఇనమడుగు గ్రామంలో ఇటీవల కురిసిన మిచాంగ్ తుపాన్ కారణంగా విద్యుత్ స్తంభాలపై చెట్లు పడి విద్యుత్ సరఫరాకు పూర్తిగా అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో విషయం తెలుసుకున్న ఇనమడుగు ట్రాన్స్‌కో ఎఇ రమేష్‌బాబు ప్రత్యేకంగా చొరవ తీసుకుని సిబ్బంది సహకారంతో చెట్లను తొలగించారు. స్తంభాలు, విద్యుత్ లైన్లు యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించారు. ఇనమడుగు గ్రామంలో విద్యుత్ సరఫరా అందించినందుకు ఆదివారం ఇనమడుగులోని సత్యానంద ఆశ్రమంలో ట్రాన్స్‌కో ఎఇ రమేష్ బాబును శాలువా, పూలమాలతో పీఠాధిపతి శ్రీహరి తీర్థస్వామి ప్రత్యేకంగా అభినందించారు.

సంగీతకు మెట్టుకూరి ఆర్థికసాయం

ప్రజాశక్తి-కలిగిరి : ఇంటర్నేషనల్ జంప్‌రోప్ థాయిలాండ్‌లో డిసెంబరు 15 నుండి 20వ తేదీ వరకు జరుగు జంప్‌రోప్ ఇంటర్నేషనల్ పోటీలకు ఎంపికైన చలంచర్ల సంగీత 9వ తరగతి కలిగిరి హై స్కూల్ చదువుతుంది ఈ విద్యార్థినికి ఆర్థిక సహాయం పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టుకూరి చిరంజీవి రెడ్డి రూ.85 వేలను ఆ విద్యార్థినికి ఆర్థికసాయం చేసి ఇంటర్నేషనల్ థాయిలాండ్‌లో జరిగే జంప్‌రోప్ పోటీలకు వెళ్లేలా ప్రోత్సహించారు. ఈ విద్యార్థిని హెచ్ఎం భీమేశ్వరరావు ఉపాధ్యాయ బృందం అభినందించారు జిల్లా సెక్రెటరీ జె మురళి అభినందించారు.

అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు

ప్రజాశక్తి-కొవ్వూరు : కొవ్వూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో అంగన్‌వాడీ ఆయాల పోస్టులు 9 ఖాళీగా ఉన్నాయని, అర్హత కలిగిన అభ్యర్థులు 19వ తేదీ సాయంత్రంలోగా దరఖాస్తులు సంపాలని ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒ పి.జ్యోతి శనివారం తెలిపారు. ఈ పోస్టులకు సంబంధించిన అర్హత అభ్యర్థులు తమ పంచాయతీ లేదా వార్డు పరిధిలోని గ్రామ సచివాలయాల్లో ఆన్‌లైన్ పద్ధతిలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణత పొంది, 35సంవత్సరాలలోపు వయస్సు ఉన్న వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. పోస్టులకు సంబంధించి ఆయా అంగన్‌వాడీ కేంద్రాల్లో నోటీసు బోర్డుల ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు.

జనవరిలో తెలుగు మహాసభలు

ప్రజాశక్తి-కావలి : జనవరి 5, 6, 7వ తేదీల్లో రాజమండ్రిలో జరగనున్న 2వ ప్రపంచ స్థాయి తెలుగు మహాసభలను విజయవంతం చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం శనివారం కావలి లోని శ్రీ లక్ష్మి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ పాఠశాలలో నిర్వహించారు. తెలుగు, హిందీ, సంస్కృత పండితులకు సంబంధించిన వివిధ అంశాలపై భాషా అభివృద్ధి కోసం చేపట్టాల్సిన వివరంగా చర్చించారు. పండిత పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు నిమ్మల సంపత్ కృష్ణ, ప్రధాన కార్యదర్శి రవీంద్ర కుమార్, కోశాధికారి రాజబాబు గౌరవాధ్యక్షులు గిరిరాజ్, వివిధ భాస్కర్ శ్రీనివాసులు అంజయ్య, ప్రసాద్, సుధాకర్ తదితరులు మాట్లాడారు.

టెంపో, లారీ ఢీ

ప్రజాశక్తి-కొవ్వూరు : కొవ్వూరులోని జాతీయ రహదారి సాయిబాబా గుడి సమీపంలో శనివారం తెల్లవారుజామున కాకినాడ నుంచి చిలకలూరిపేట వెళ్తున్న అయ్యప్ప భక్తుల టెంపో లారీని ఢీకొంది. ఈ సంఘటనలో టెంపోలో ప్రయాణిస్తున్న 5మంది అయ్యప్ప భక్తులకు తీవ్రగాయాలయ్యాయి. గాయాలైన వారిని కొవ్వూరు ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రథమ చికిత్స చేయించి మెరుగైన వైద్య సేవల కోసం నెల్లూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

బాధితులకు తక్షణసాయం అందించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మిచాంగ్ తుపాన్ వల్ల నష్టపోయిన వారికి ప్రభుత్వం తక్షణమే సహాయ చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ అన్నారు. శనివారం సిపిఎం నాయకులు ఎం.నాగేంద్ర ఆధ్వర్యంలో పట్టణ, నివాస గృహాల సమస్యలపై వర్క్‌షాప్ నిర్వహించారు. వర్క్‌షాపులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్న మూలం రమేష్ మాట్లాడుతూ ప్రధానంగా గతంలో సిపిఎం పాదయాత్ర నిర్వహించామని, ఆ పాదయాత్రలో అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చాయన్నారు. సోమశిల దగ్గర రక్షణ కవచం ఆఫ్రాన్ డ్యామేజ్ అయి సుమారు 3 సంవత్సరాలు దాటిందన్నారు. అయితే ప్రభుత్వం దానిని పట్టించుకోకపోవడం జెడ్‌పి సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. అలాగే సోమశిల హై లెవెల్ కెనాల్ గురించి చర్చించినట్లు తెలిపారు. ఆత్మకూరుకు వచ్చిన ఫ్యాక్టరీని ఇతర జిల్లాకు తరలించారన్నారు. డివిజన్‌లలో ఉపాధి లేక ఇతర రాష్ట్రాలకు తరలి వెళ్తున్నారన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అత్యంత దారుణమన్నారు. తుపాన్ తాకిడికి ఒక కోటి రూపాయలు నష్టం వాటిల్లిందని తెలిపారు. వేలాది ఎకరాలు వరి నారుమళ్లు నీట మునిగి

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్

తీవ్ర నష్టం వాటిల్లిందని, కొన్ని మండలాల్లో వరిపైరు మునిగి నష్టం జరిగిందన్నారు. ఆత్మకూరు డివిజన్ పరిధిలో అనేకమంది నిరుద్యోగులు ఉన్నారని, వారంతా ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్తున్నారని, వలసల నివారణ చేయాలంటే పరిశ్రమలు తీసుకు రావాలని కోరారు. పట్టణంలో ఏదైతే సమస్యలు ఉన్నాయో ఒక డ్రాఫ్టింగ్ తయారు చేసిందన్నారు. అనేక సమస్యలు పట్టణ భాషలు 14 మంది సమస్యలను లేవనెత్తారు. ఈ సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రజా సంఘాలతో కలిసి నిత్యం సమస్యల పరిష్కారానికి గళంవిప్పాలని ఆయన తెలిపారు. అనంతరం మాజీ సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎక్కడ ప్రజా సమస్యలుంటే సిపిఎం ఉంటుందన్నారు. ముందుగా పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు పట్టణ సమస్యలను చదివి వినిపించారు. పట్టణంలో ఉన్న అనేక సమస్యలపై చర్చించారు. పట్టణంలోని పలువురు ప్రముఖులు 14మంది డ్రెయినేజీ సమస్యలు, ముస్లిం సోదరులు షాదీమంజిల్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు సమస్యను లేవనెత్తారు. పట్టణంలో పందులు బెడద ఎక్కువగా ఉందని వాటిని నివారించాలని కోరారు. 12, 13వ వార్డులలో అంబేద్కర్ విగ్రహం నిర్మాణం కోసం ప్రభుత్వాన్ని కోరిన ఇప్పటివరకు నిర్మించలేదని తెలిపారు. టిడ్కో భవనాల సముదాయంలో మౌలిక వసతులు లేవని, అక్కడకు రేషన్ కూడా రాదని తెలిపారు. ఆగిపోయిన పార్కులు, క్రీడా ప్రాంగణం నిర్మించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కౌలురైతు సంఘం ఉపాధ్యక్షులు గంటా లక్ష్మీపతి, సిపిఎం నాయకులు షేక్ సంధాని, ఆళ్ల హజరత్తయ్య, ఎపి రైతుసంఘం కార్యదర్శి లక్కు కృష్ణప్రసాద్, సాలారుద్దీన్, మహబూబ్ బాషా, జిలాని, గంగాధర్, స్వచ్ఛంద సంస్థలు నిర్వాహకులు వాగాల శ్రీహరి, పెంచల నరసయ్య, ఐద్వా నాయకురాలు, షేక్ గుల్జర్ బేగం, కొండా లక్ష్మమ్మ, కొండమణి, కెవిపిఎస్ నాయకులు ఆత్మకూరు నాగయ్య, ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శులు చక్రి, ఖాదర్ భాషా, తదితరులు పాల్గొన్నారు.

లైన్‌ఆటో సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

జిల్లా ఆటో కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండలంలోని డేవిస్‌పేట కూడలి వద్ద శనివారం లైన్ ఆటో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు మారుబోయిన రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆటో కార్మికులతో సభ్యత్వం నమోదు చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ట్రాన్స్‌పోర్ట్ రంగం అత్యధికంగా వ్యవసాయం తర్వాత అంతపెద్ద మొత్తంలో ఆదాయాన్ని సమకూర్చే రంగం ట్రాన్స్‌పోర్ట్ రంగం అని పేర్కొన్నారు. అలాంటి రంగాన్ని ప్రభుత్వాలు పట్టించుకోకుండా రకరకాల జిఒలతో ట్రాన్స్‌పోర్ట్

మాట్లాడుతున్న మారుబోయిన రాజా

రంగానికి కుదేలు చేసే విధంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరును ఆయన దుయ్యబట్టారు. ఆటో కార్మికులకు పలు రకాల సూచనలు చేశారు. ఆటో కార్మికులు ఎప్పటికప్పుడు ఆటో పేపర్స్ ఫోర్స్‌లో ఉంచుకోవాలనీ, మద్యం తాగి ఆటో నడప రాదనీ, ప్యాసింజర్‌లతో గౌరవంగా మెలగాలని, యూనిఫారం ధరించి ఆటో డ్రైవ్ చేయాలని పోలీస్ వారు ఆపినప్పుడు విధిగా ఆటో పేపర్లు ఫోర్స్‌లో ఉంచుకొని వారికి చూపించి వారితో గౌరవంగా మెలగాలని ఆటో కార్మికులకు సూచించారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా ట్రెజరర్ సిహెచ్ వెంకయ్య, జిల్లా కమిటీ సభ్యులు నాశిన పరశురామయ్య, ఇందుకూరుపేట ఆటోస్టాండ్ అధ్యక్ష, కార్యదర్శులు దయాసాగర్, వాసు కమిటీ సభ్యులు డిజె మల్లి పెంచలయ్య, పండు చంద్ర, లోకేష్, గోపాల్, వెంకయ్య పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన

ప్రజాశక్తి-వరికుంటపాడు

జనసేన మండల అధ్యక్షులు షేక్.నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో జన సైనికులు ఓటు మనందరి హక్కు అనే కార్యక్రమం నిర్వహించారు. శనివారం వరికుంటపాడులో నియోజకవర్గ జనసేన సమన్వయకర్త కొట్టే వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 9న ఓటు నమోదు ప్రక్రియ ఆఖరి రోజు కావడంతో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు నియోజకవర్గంలో ఓటు మనందరి హక్కు అనే కార్యక్రమం చేపట్టారు. నియోజకవర్గంలో సుమారు ఆరు వందల ఓట్లను నమోదు చేయించాలన్నారు. కార్యక్రమంలో జన సైనికులు మధవ్, కొండయ్య, నితీష్, కార్తీక్, నిఖిల్, వెంకటేష్, జగ్గయ్య, నవీన్, తదితరులున్నారు.

ఆక్రమణలను పట్టించుకోని ఎంఎల్ఎ

ప్రజాశక్తి - కావలి రూరల్ : కావలి పట్టణంలో పశువులు గుంతలు సైతం వదలకుండా ఆక్రమించి లేఅవుట్లు వేస్తుంటే చూస్తూ ఎంఎల్ఎ ప్రతాప్ కుమార్ రెడ్డి భాగస్వామ్యం అయ్యాడని సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, జిల్లా రైతు సంఘం నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు తీవ్ర ఆరోపణలు చేశారు. శనివారం పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్ నందు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ మిచాంగ్ తుపాన్ తీవ్రతకు జిల్లాలో రైతాంగం తీవ్రస్థాయిలో నష్టపోయిందని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ముఖ్యంగా చేనేత రంగం తీవ్రస్థాయిలో నష్టపోయిందని వారిని ఆదుకోవాలని సూచించారు. తుపాన్ ప్రభావంతో వెంకటగిరి, నెల్లూరులో చేనేత కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మిర్చి పొగాకు అరటి తోట పలురకాల మెట్టప్రాంత రైతులు కూడా తీవ్ర నష్టాలకు గురయ్యారని వారికి ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కావలి పట్టణంలో పంట కాలువలను సైతం పూడ్చేసి లే అవుట్‌లు వేసి కింద రైతులకు నీరు పోనియకుండా చేస్తుంటే ఇక్కడ ఉన్న ఎంఎల్ఎ, ఆర్‌డిఒ, మున్సిపల్ కమిషనర్, ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. సిపిఐ కావలి నియోజకవర్గ కార్యదర్శి కొప్పర్తి నాగరాజు, సిపిఐ సీనియర్ నాయకులు డమ్ము దర్గాబాబు పాల్గొన్నారు.

గిరిజన వాడల్లో సాయమందించాలి

ప్రజాశక్తి-కావలి : మిచాంగ్ తుపాన్‌తో దెబ్బతిన్న దళిత, గిరిజన వాడల్లో తక్షణం తుపాన్ సాయం అందించాలని దళిత సంఘర్షణ సమితి వ్యవస్థాపక జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం వద్ద సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ వి.కె.శీనా నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లి మాట్లాడుతూ ఇటీవల సంభవించిన తుపాను కారణంగా అనేక మండలాల్లో ఎక్కువగా తీరప్రాంత గ్రామాల్లో నష్టం ఎక్కువగా జరిగిందన్నారు. ఇప్పటికీ కొన్ని గ్రామాల్లో నీరు ఉన్నప్పటికీ ప్రభుత్వం ద్వారా వచ్చే తుపాను సాయం రావడం లేదని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్. మల్లి మాట్లాడుతూ తాళ్లపాళెం దళితవాడ, అల్లూరు దళిత, గిరిజన వాడ, సింగపేట గిరిజనవాడ, బోగోలు మండలం రామస్వామిపాలెం యానాదికాలనీ ఇలా అనేక కాలనీల్లో తుపాను బాధితుల పేర్లు నమోదు చేసుకున్నారే కానీ వారికి ప్రభుత్వం ప్రకటించిన 25 కిలోల బియ్యం, పప్పులు, చింతపండు, ఆయిల్, నగదు ఇస్తామని ఇప్పటికీ ఇవ్వలేదని తెలిపారు. ప్రభుత్వం స్పందించి తుపాను సాయం కోసం ఎదురు చూస్తున్న బాధితులకు తుపాను ఆర్థిక సాయంఅంద చేయాలని కోరారు. 30 సంవత్సరాల కిందట ప్రభుత్వం కట్టించిన ఇళ్లు అన్నీ ఉరుస్తున్నాయని అవి నివాసయోగ్యంగా లేవని తెలియజేశారు. కార్యక్రమంలో ముక్కు మోహన్‌రావు, జరుగుమల్లి విజయరత్నం, చౌటూరి వెంకటరత్నం, లక్ష్మీనర్సు, చలంచర్ల లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

విఆర్ఒ తీరుపై రైతులు ఆగ్రహం

ప్రజాశక్తి-జలదంకి

విఆర్ఒ తమకు పట్టాలు ఇవ్వలేదంటూ చోడవరం గ్రామ రైతులు శనివారం ఎంపిడిఒ బి.సింగయ్య ముందు విఆర్ఒ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం సర్పంచ్ వల్లంరెడ్డి సుబ్బమ్మ అధ్యక్షతన జరుగుతుండగా రైతులంతా తమకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకంలో పొలాలకు సంబంధించిన పట్టాలు పాత విఆర్ఒ ఇవ్వలేదంటూ ఆందోళన వ్యక్తం చేశారు. నవంబర్ 30వ తేదీ మండల కేంద్రమైన జలదంకిలో ఆర్‌డిఒ శీనానాయక్ చేతుల మీదగా పట్టాల పంపిణీ నిర్వహించారు. గ్రామానికి చెందిన కొంతమంది రైతులకు ఉదయగిరి వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి, ఆర్‌డిఒ శీనానాయక్ చేతుల మీదగా పంపిణీ చేశారు. మిగిలిన పట్టాలన్ని ఆయా గ్రామాల విఆర్ఒలు రైతన్నలకు పట్టాలు ఇవ్వాలని ఆదేశించారు. అయితే అన్ని గ్రామాలలోని విఆర్ఒలు రైతులకు పట్టాలు ఇవ్వగా చోడవరం విఆర్ఒ మాత్రం ఇప్పటికీ పట్టాలు ఇవ్వలేదదన్నారు. దాంతో గ్రామంలో రైతుల మధ్య వివాదాలు తలెత్తాయన్నారు. కొందరు రైతులకు విఆర్ఒ పట్టాలు ఇవ్వడంపై, పట్టాలు అందని రైతన్నలు ఆందోళనకు దిగారు. సోమవారం నాటికి అందరికీ పట్టాలు ఇస్తానని విఆర్ఒ చెప్పడంతో రైతన్నలు ఆందోళన విరమించారు. ఎంపిడిఒ బి సింగయ్య, చోడవరం సచివాలయం కన్వీనర్ వల్లంరెడ్డి నర్సారెడ్డి, గ్రామ నాయకులు పుచ్చకట్ల వెంకటేశ్వర్లు, గట్టుపల్లి పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అమ్రిన్, ఎపిఎం శ్రీధర్ రావు, హౌసింగ్ ఎఇ ప్రసాద్, వ్యవసాయ అధికారిని బి శైలజ, అంగన్‌వాడీ ఐసిడిఎస్ సూపర్‌వైజర్ హైమావతి, ఎపిజిబి చింతలపాలెం మేనేజర్ వి.మధుసూదన్, విఆర్ఒ మాలకొండయ్య, పంచాయతీ కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.

నిరవధిక సమ్మె జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-ఉదయగిరి

అంగన్‌వాడీ వర్కర్లు 12వ తేదీన చేపట్టే నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని జిల్లా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు వై.సుజాతమ్మ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక వుచ్చులపల్లి సుందరయ్య భవనలో అంగన్‌వాడీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాట తప్పని సిఎం జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం అంగన్‌వాడీలకు వేతనాలు చెల్లించాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇచ్చి సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం గ్రాడ్యుయేట్



కరపత్రం ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఇవ్వాలన్నారు. అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం దశలవారి ఆందోళనలు చేసినా హామీలకే పరిమితమయ్యారని ఆవేదన చెందారు. అనంతరం జిల్లా కార్యదర్శి షేక్ రెహానా బేగం మాట్లాడుతూ సాధన కోసం డిశంబరు 12న ప్రతి ప్రాజెక్టు కార్యాలయం ఎదుట సెంటర్లో బంద్ చేసి ఈ నిరవధిక సమ్మె చేపడుతున్నామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరించాలని యూనియన్ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రెటరీ ఎల్ వి శేషమ్మ, జిల్లా ఉపాధ్యక్షురాలు షేక్ రజియా, కె ప్రమీల, ఈ రమాదేవి, సిపిఎం మండల కార్యదర్శి ఫర్హీన్ భాషా పాల్గొన్నారు.

దర్యాప్తు సంస్థలు పటిష్టంగా పని చేయాలి

ప్రజాశక్తి-కావలి : దేశంలో నానాటికీ పెరిగి పోతున్న అవినీతిని అరికట్టేందుకు సిబిఐ, ఎసిబి, విజిలెన్స్ సంస్థలు పటిష్టంగా పనిచేసి సమాజంలో ప్రజలకు అభివృద్ధిని అందించి పురోగతి సాధించాలని సామాజిక కార్యకర్త ఐ.సాయి ప్రసాద్ ప్రకటనలో తెలిపారు. సమాజంలో అవినీతి అనే ఒక వ్యాధి వల్ల అభివృద్ధి కుంటుబడి వ్యవస్థలు కూడా దిగజారి సమస్యలు వస్తున్నాయన్నారు. హక్కులు బాధ్యతలు ఎల్లవేళలా గుర్తు చేస్తూ వారిని చైతన్యం చేసే దానికి ఆయా సంస్థలు పని చేయాలి అని కూడా తెలిపారు.

రైతులకు నీరు అందించాలి

ప్రజాశక్తి-బిట్రగుంట : సోమశిల జలాలను కావలి కాలువ మీద ఆధారపడి ఉన్న రైతులకు నీరు అందించాలని మాజీ సోమశిల డైరెక్టర్ కండ్లకుంట మధు బాబు నాయుడు అన్నారు. బోగోలు మండలం ఎపి కండ్రిక గ్రామంలోని రైతులతో సమావేశాన్ని నిర్వహించి ఆయన మాట్లాడుతూ సోమశిల ప్రాజెక్టు నుండి కావలి కాలువకు ఐదు టిఎంసిల నీటిని విడుదల చేయాలని, కావలి కాలువపై ఉన్న చెరువులన్నీ వర్షాలకు నిండాయని, కావలి కాలువ ఆయకట్టుపై ఆధారపడి ఉన్న వేలాది ఎకరాల పేద, మధ్యతరగతి రైతులు నారు ముళ్లు వేస్తున్నారని, సోమశిల నీటిని ఇవ్వకపోతే పంట నష్టపోతారని తెలిపారు. కావలి కాలువపై ఆధారపడి ఉన్న రైతుల కష్టాలను గుర్తించి కావలి, ఉదయగిరి ఎంఎల్ఎలతో పాటు మంత్రి నెల్లూరు, పార్లమెంటరీ సభ్యులు సాగునీరు అందించేలా ఆయన డిమాండ్ చేశారు.

మొక్కలను నాటాలి

ప్రజాశక్తి-కావలి : గ్లోబల్ వార్మింగ్ నివారణలో మొక్కలు ప్రధానపాత్ర వహిస్తాయని నలంద విద్యా సంస్థల చైర్మన్ ఎమ్.డి.మజహార్ అహ్మద్ పేర్కొన్నారు. శనివారం గాయత్రీ నగర్ నలంద హై స్కూల్‌లో " ప్లాంటేషన్ డే"ను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, యాజమాన్యం కలిసి పలు మొక్కలను నాటారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్‌లు ఎమ్‌డి.వసీం, ఎమ్‌డి. ఫహీమ్, ప్రిన్సిపాల్ ఉమా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-కలిగిరి : కలిగిరి పంచాయతీలోని వెంకన్నపాలెం గిరిజన కాలనీలో నిరుపేదలకు నిత్యావసర సరుకులను వైసిపి నాయకులు శనివారం పంపిణీ చేశారు. ఇటీవల వచ్చిన తుపాను కారణంగా పనులు లేక ఇబ్బంది పడుతున్న కాలనీవాసులకు ఇంటికి25 కేజీలు బియ్యం, కేజీ ఆయిల్, కందిపప్పు, కేజీ ఎర్రగడ్డ, కేజీ బంగాళదుంప పంపిణీ చేశారు. కార్యక్రమంలో కన్వీనర్ కాటం రవీంద్ర, సొసైటీ అధ్యక్షుడు బొర్రా మస్తాన్ రెడ్డి, బాపతు శ్రీనివాసులు రెడ్డి, సర్పంచ్ రాగి దివ్య, ఉప సర్పంచ్ పాలూరు కొండారెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ రాజు, విఆర్ఒ రాజ్యం, పాల్గొన్నారు.

అనావృష్టి.. అతివృష్టి

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లా రైతాంగం పంటలు సాగుబడి చేసుకొనేందుకు అవసరమైన నీటి కోసం గత వారం వరకు ఎదురు చూపులు.. అన్నదాతలు ఎంతో శ్రమించి బోరు బావులను నమ్ముకొని కొన్ని ప్రాంతాల్లో నారుమళ్ల పనులు దాదాపుగా పూర్తి చేసి.. ఆ నారు మళ్లు ఎండిపోకుండా ఉండేందుకు ఐఎబి సమావేశం నిర్వహించాలని జిల్లా అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి ఎట్టి కేలకు సమావేశం నిర్వహించి పంట సాగుబడికి ప్రాజెక్టులల్లో ఉన్న అరాకొరా నీటిని పంటకాలువలకు వదిలిపెట్టేలా అనుమతులు తీసుకున్నారు. రైతులు ఊపిరి పీల్చుకుంటున్న సమయంలో మిచాంగ్ తుపాను రూపంలో ప్రకృతి రైతులపై కన్నెర్ర చేసింది. రైతుల పరిస్థితి ఇలా ఉంటే తుఫాన్ కారణంగా భారీ చెట్లు నెలకొరిగాయి, విద్యుత్తు స్థంబాలు, ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసం అయ్యాయి. దాంతో నగర, రూరల్ నియోజకవర్గాల పరిధిలో విద్యుత్తు సరఫరా పూర్తిగా నిలిచిపోవడంతో ప్రజలందరూ అంధకారంలో నాలుగు రోజులు గడపాల్సిన పరిస్థితి ఏర్పడింది. విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో ధనిక, పేద అన్న తేడా లేకుండా ప్రజలందరూ తమ దాహార్తి తీర్చుకొనేందుకు చుక్క నీరు లేక సతమతం అయ్యారు. విద్యుత్తు సరఫరా లేకపోవడంతో సెల్‌ఫోన్లు సైతం మూగపోయాయి. దీంతో నీటి మధ్యలో చిక్కుకున్న వారు తమను కాపాడాలని అధికారులకు, స్నేహితులకు సమాచారం అందించలేని స్థితికి చేరుకోవడంతో వారి పరిస్థితి మరింత దారుణంగా మారిపోయింది. డ్రైయినేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతినడంతో మురుగునీరు, వర్షపు నీరు నగరంలోని ప్రధాన రహదారులపై చేరుకోవడంతో చిన్నపాటి చెరువును తలపించే విధంగా మారిపోయింది. తుపాన్ కారణంగా ప్రజలు ఎవ్వరూ ఇబ్బందులకు గురికాకూడదని, ప్రాణనష్టం, ఆస్తినష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ముంపు ప్రాంతాల్లోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి భోజన వసతి కల్పించాలని అధికారులను రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాలు కేవలం మాటలకు, కాగితాలకు మాత్రమే పరిమితం అయ్యాయి. పునరావాస కేంద్రాల్లో ఉన్న తుఫాన్ బాధితులకు రెడ్‌క్రాస్ సేవా సంస్థ భోజన సదుపాయం కల్పించారు. జిల్లా అధికారులు మాత్రం నామమాత్రం సేవలు చేశారు. విద్యుత్తు సరఫరా పునరుద్ధరణకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని అధికారులు ప్రకటించినప్పటికీ పనులు చేసేందుకు సిబ్బందికి అవసరమైన సామాగ్రిని అందజేయడంలో అధికారులు విఫలమైయ్యారు. ప్రజాప్రతినిధులు తుఫాన్ బాధితులను పట్టించుకున్న పాపాన పోలేదు. తుఫాన్ తీరం దాటి నాలుగు రోజులు అవుతున్నా పంటనష్టాన్ని అంచనాలు వేసేందుకు అధికారులు రాకపోవడం పలు విమర్శలకు దారి తీస్తుంది. జలదిగ్బందంలో ఇళ్ళు ఉండటం వల్ల పునరావాస కేంద్రాల వద్ద ఉన్న బాధితులకు ప్రభుత్వం భోజన వసతి కల్పించదని, వెంటనే పునరావాస కేంద్రాలను ఖాళీ చేసి వెళ్లాలంటూ బాధితులను అధికారులు బలవంతంగా వారి వారి ఇళ్లకు వెళ్లమని చెప్పడం కనిపించింది. అంతే కాకుండా అంటు వ్యాధులు ప్రబల కుండా ఉండేందుకు కార్పోరేషన్ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులను సమన్వయం చేసుకొని బ్లీచింగ్ చల్లించడం, మురుగు నీటిని తొలగించడం వంటి చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టారు. మిచాంగ్ తుపాను సంభవించిన సమయం లో ఇటువంటి చర్యలు నగర, రూరల్ ప్రాంతాల్లో చూస్తామన్నా కనిపించలేదు. ఎన్నికల సమయంలో ఇంటింటికి వచ్చి తమకు ఓట్లు వేసి గెలిపించాలని, ఎక్కడ లేని ప్రేమాభిమానాలు చూపే నాయకులు తుఫాన్ కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కనీసం పలకరించకపోవడం దారుణమని ప్రజలు వాపోతున్నారు.

వీక్షణం

సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఎపి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆదేశానుసారం జిల్లా అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి సూచనల మేరకు ఎపిసిసి ప్రధాన కార్యదర్శి చేవూరు శ్రీధర్ రెడ్డి నాయకత్వంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వన్నం నాగరాజు ఆధ్వర్యంలో ఆత్మకూరు రాజ్ భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం అఖిలభారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పసపల మస్తానయ్య, ఎస్.డి.రసూల్, కె.విష్ణు, ఎస్‌డి భాషీద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : మాజీ యుపిఎ చైర్‌పర్సన్ సోనియా గాంధీ జన్మదిన వేడుకలను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి దుద్దుకూరి రమేష్ నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శనివారం స్థానిక మీడియా పాయింట్ ఆవరణంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో సోనియా గాంధీ 78వ జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం మొదటిగా భారీ కేకును కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. మాజీ ఎంపిపి సత్తెనపల్లి బాలయ్య, సీతారామపురం మండల అధ్యక్షులు కానాల హజరత్తయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా శనివారం కావలి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి న్యాయవాది చింతాల వెంకట్రావు ఆఫీసులో వెంకట్రావు ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి అతిథిగా కాంగ్రెస్ పార్టీ పి.సి.సి. సభ్యులు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి, అధికార ప్రతినిధి ఎల్.సురేష్, బాబు హాజరయ్యారు. పట్టణ అధ్యక్షులు అనుమలశెట్టి వాసు, మహిళా అధ్యక్షురాలు మానస, బోగోలు మండలాధ్యక్షులు వెంకటేశ్వర్లు, జలదంకి మండల అధ్యక్షులు దివి నరేంద్ర చౌదరి, జిల్లా బిసిసెల్ ప్రధాన కార్యదర్శి మధు, రూరల్ మండల అధ్యక్షులు కరుణాకర్, 12వ వార్డు ఇన్‌ఛార్జ్ చార్లెస్, సీనియర్ కార్యకర్తలు ఎల్ వెంకటేశ్వర్లు, మునుస్వామి, జోడోయాత్ర సమన్వయకర్త కుంటూరు శ్రీనివాసులు, హాజరై, కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్లో కూడా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore
O.S.No. 560 / 2021
UCO Bank, Represented by its **Branch Manager,** Brindavanam, Nellore City. - Plaintiff
Vs
Sk. Munni - Defendant
Notice to Defendant
Sk.Munni, W/o **Munir,** residing at : Flat No. 4079, Block No.E, Y.S.R. Nagar, Kothur, Nellore Bit-1, SPSR Nellore District.
పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే15-12-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore
O.S.No. 620 / 2021
UCO Bank, Represented by its **Branch Manager,** Brindavanam, Nellore City. - Plaintiff
Vs
Puduru Latha - Defendant
Notice to Defendant
Puduru Latha, W/o **Chenchu Rathnam,** residing at : Flat No. 3960, Block No.E, Y.S.R. Nagar, Kothur, Nellore Bit-1, SPSR Nellore District.
పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే18-12-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore
O.S.No. 461 / 2023
Canara Bank, (Erstwhile Syndicate Bank) Brindavanam Branch, Nellore City. Represented by its **Branch Manager** - Plaintiff
Vs
1. Y. Sarath Kumar and others - Defendants
Notice
To,
D1.Y.Sarath Kumar, S/o **Y.Srihari Rao,** D.No.16-3-604, Mutyalapalem, Ramalingapuram, Nellore, SPSR Nellore District.
D2.Y.Sai Tej Kumar, S/o **Y.Srihari Rao,** D.No.16-09-35, Mutyalapalem, Ramalingapuram, Nellore, SPSR Nellore District.
పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే15-12-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

మహారాజశ్రీ వెంకటగిరి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో
O.S.NO. 111 / 2022
Bommi Reddy Ram Mohan Reddy ....వాది
Vs
S.K. Kalam ....ప్రతివాది
దావా నోటీసు
To
S.K. Kalam,
S/o Kareem Saheb, Kapu Street,
Rapuru, SPSR Nellore District.
పై దావాలో వాదా తన ప్రోనోటు బాకీ రాబట్టు కొనుటకు మీ మీద పై కోర్టులో దావా వేసినందున మీకు నోటీసు నిమిత్తం తేది. 29-12-2023 న వాయిదా వేసినారు. కనుక ఆ రోజు మీరు గాని మీ తరపున వకీలు హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
ఇట్లు,
టి. విజయ్‌కుమార్,
వాది తరపున వకీలు, వెంకటగిరి.

IN THE COURT THE III ADDL. DISTRICT JUDGE : NELLORE
E.P.No. 513 / 2019
Arbitration Case No. 62 / 2015
M/s.Shriram City Union Finance Ltd., Branch Office at Nellore-3, Rep.by its GPA Holder - Award Holder
Vs
1. **Sk. Ismail**
2. **Sk. Mahaboob Basha**
3. **Sk. Ruqayya** - J.Drs
వేలం ప్రకటన
పై నెంబరున అవార్డు హోల్డర్ డిక్రీ బాకీ రాబట్టుకొనుటకు 1వ జెడిఆర్ తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని తే22-12-2023దిన ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపల పై తెలిపిన కోర్టులో బహిరంగ వేలం పాట జరుపబడును. కావున పాటదారులు ఎవ్వరైనా వేలంపాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చును.
SCHEDULE
SPSR Nellore District, Nellore Registration District, Nellore Sub-District, Nellore City and Municipal Corporation in Railway Feeders Road, Ward No.9, D.No.813 with Assessment No.1031011266 RCC Building and site on the eastern side, **bounded on: East :** Joint Wall in between this house and the house of Paranji Anand, **West:** Joint Wall in between this house and the house of Kadiyam Sugunamma, **North :** 4 ft., width joint pathway, **South:** Vacant site of Sate Leela Devi, adjacent to the house wall of this house. Within this an extent of 3 Ankanams 9 sq.ft. or 25 sq yards of vacant site and in it constructed RCC Building in an extent of 216 sq.ft., along with all fixtures appurtenant therein with all easementary rights.
D.H.R.Value of Rs. 5,00,000/-
Field Assistant Value of Rs. 8,00,000/-
Market Value of Rs. 8,77,400/-
వి.జయరామారావు, బి.ఎ., బి.ఎల్.,
అవార్డు హోల్డర్ తరపు అడ్వకేట్స్, నెల్లూరు.